క్లుప్తంగా

ఉత్సాహంగా అమృత్ కలశ్



ఏఎస్ఎన్ఎమ్ కళాశాలలో అమృత్ కలశ్‌లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: భారతదేశంలో పండే పంటలు ప్రపంచంలో ఏ దేశంలోనూ పండవు, దొరకవని అందుకే మన దేశం తలమానికమైందని కళాశాల ప్రిన్సిపాల్ వీకే మల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమృత్ కలశ్‌లో ధాన్యం, బియ్యం, గోధుమలు నింపే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ మనమందరం భారతీయులుగా గర్వించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా ఆఫీసర్ ఎస్ఎస్ రమణకుమార్, అధ్యాపకులు మురళీ కృష్ణ, ఏలూరి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, పంపన లక్ష్మీస్వాతి, బి శ్రీలక్ష్మి, పి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: దేశం కోసం ప్రాణ త్యాగం వీరులను, అమర జవాన్లను గౌరవించరకోవడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టిన మేరీ మట్టీ.. మేరా దేశ్ కార్యక్రమంలో ఆచంటలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అమృత్ కలశ్ యాత్ర నిర్వహించారు. మంగళవారం ఆచంట బ్లాక్ లెవెల్ ఆధ్వర్యంలో రామేశ్వర స్వామి సత్రం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.నరసింహ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దారు సంధ్య, ఆచంట డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ బాబు, నెహ్రూ యువ కేంద్రం వలంటీరు నీలిమ పాల్గొన్నారు.

కలగంపూడిలో శాశ్వత భూహక్కు-భూరక్ష



కలగంపూడిలో జగనన్న శాశ్వత భూహక్కు -భూరక్ష కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యలమంచిలి: జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమంపై మంగళవారం కలగంపూడి గ్రామంలో డ్రాఫ్ట్ రికార్డ్స్ ఆఫ్ రైట్స్ గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ పొత్తూరి విష్ణుప్రియ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో భూసర్వే జరిగిన తీరును తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో వీఆర్వో అయినపూడి లక్ష్మణరావు వివరించారు. రీసర్వేకి ముందు కలగంపూడి గ్రామంలో 447.31 ఎకరాలు భూమి ఉండగా రీసర్వేలో 2.41 ఎకరాలు పెరిగి 449.72 ఎకరాలు వచ్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు మాజీ సొసైటీ అధ్యక్షుడు ముదునూరి నరసింహరాజు పాల్గొన్నారు.

ఓటీపీలు చెప్పొద్దు

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రభుత్వ పథకాలు మంజూరయ్యాయి మీ ఫోన్‌కు ఓటీపీ వచ్చింది చూసి చెప్పండి అని ఎవరైనా ఫోన్ చేస్తే చెప్పవద్దని, ఇటువంటివి నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కేసీహెచ్ అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మఒడి తదితర పథకాలు మంజూరయ్యాయని మీ ఫోన్‌కు ఓటీపీ వచ్చింది చెప్పాలంటూ అపరిచితులు ఫోన్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఏ పథకానికైనా ఓటీపీ అవసరమైతే సచివాలయ సిబ్బంది స్వయంగా లబ్ధిదారుల వద్దకే వచ్చి తెలుసుకుంటారని చెప్పారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వ్యక్తి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొత్తపూసలమర్రు గ్రామానికి చెందిన బర్రె నాగలక్ష్మి తన భర్త ఏసు, అదే గ్రామానికి చెందిన జట్టు మేస్త్రి కొక్కిలిగడ్డ నాగరాజుతో కలిసి చెన్నై శివారు ఉపాధి కోసం గత నెల 9న కూలి పనులకు వెళ్లారు. ఈనెల 7న తిరిగి సొంతూరు వస్తుండగా సూళ్లూరు పేట వద్ద నుంచి నాగలక్ష్మి భర్త కనిపించక పోవడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది.

మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

భీమవరం అర్బన్: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) భీమవరం ఇన్‌స్పెక్టర్ వీవీవీఎస్ఎన్ వర్మ మంగళవారం తన సిబ్బందితో కలిసి మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. దిరుసుమర్రు గ్రామానికి చెందిన గుడాల శ్రీనును 11 మద్యం సీసాలతో అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేశారు. 1వ అదనపు న్యాయస్థానంలో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు.

సైక్లిస్ట్‌పై దాడి

ఆకివీడు: దుంపగడప గ్రామానికి చెందిన మేరు గుమిల్లి దుర్గాప్రసాద్ సోమవారం రాత్రి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు అడ్డరోడ్డులో ఖాళీ సీసీతో అతని తలపై కొట్టగా గాయపడినట్లు ఎస్సై నాగబాబు మంగళవారం తెలిపారు. అకారణంగా గొడవ పడి ఆకివీడు రైల్వే గేటు ప్రాంతానికి చెందిన వలుపు మురళి, పాల విక్రమ్‌లు సీసాతో కొట్టినట్లు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వ భద్రత



నరసాపురం: వీవర్స్‌కాలనీలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



యలమంచిలి: ఆర్యపేట జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి

నరసాపురం: ప్రజల ఆరోగ్య భద్రత అంశాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. పట్టణంలోని 24,25,26,27 వార్డులకు సంబంధించి మంగళవారం పట్టణంలోని వీవర్స్ కాలనీ పాఠశాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. శిబిరంలో ప్రజలతో ముదునూరి మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు కావలి నాని, యర్రా ఉమ, మల్లాడి బుజ్జి, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యాన్ని కాపాడటమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

నరసాపురం రూరల్: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వం బాధ్యతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం సీతారామపురం నార్త్ గ్రామసచివాలయం వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయిలో నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు అవసరమైన వారందరికీ సేవలందించడం దేశ చరిత్రలో ప్రప్రథమమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్‌లు పులపర్తి భ్రమరాంబ, మాండ్రు మరియమ్మ, నల్లి వరలక్ష్మి జేమ్స్, దొండపాటి వెంకట్, ఎంపీటీసీ మాదాసు వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు పులపర్తి ప్రతాప్, దొంగ మోహనరావు, మాదాసు గోపాలకృష్ణ, వంగలపూడి యేషయ్య, చినమిల్లి చందు, మాదాసు వెంకన్న, దొంగ వేణుకృష్ణ పాల్గొన్నారు.

మొగల్తూరులో..

రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు కుక్కలవారితోట నెంబర్:3 వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కె సీతామహాలక్ష్మి, సర్పంచ్‌లు పడవల మేరీ సత్యనారాయణ, కుక్కల కృష్ణమోహన్, ఎంపీటీసీ కుక్కల సుశీల, తన్నీడి గిరి, పాలా రాంబాబు, మోటుపల్లి రామభాస్కరరావు, బోనం నరసింహరావు, దూసనపూడి దొరబాబు, రేవు రాంబాబు పాల్గొన్నారు.



నరసాపురం రూరల్: కుక్కలవారితోట సచివాలయంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



పెనుమంట్ర: మాముడూరులో జగనన్న ఆరోగ్య శిబిరంలో రోగులను పలుకరిస్తున్న రుడా చైర్‌పర్సన్ షర్మిలారెడ్డి

పెనుమంట్రలో...

పెనుమంట్ర: ఇంటింటా ఆరోగ్య సిరులు కురిపించి ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికే జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాల నిర్వహణ లక్ష్యమని రుడా చైర్‌పర్సన్, ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. మంగళవారం మాముడూరులో గ్రామ సర్పంచ్ వైఎస్సార్‌సీపీ మండలపార్టీ అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షర్మిలారెడ్డి శిబిరానికి వచ్చిన రోగులను యోగక్షేమాలుఅడిగితెలుసుకోవడమే కాకుండా వారి కుటుంబ విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిబిరంలో అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అందులో పదార్థాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాసంశెట్టి కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు దాట్ల చంటిరాజు, ఎంపీ సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: రాష్ట్రంలో ఏ ఒక్కరూ వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి ప్రజల చెంతకే వైద్యాన్ని అందిస్తున్నారని రుడా చైర్‌పర్సన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి అన్నారు. మంగళవారం పెనుగొండ మండలం దొంగరావి పాలెంలో జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలు మేలు జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలు తీసుకొని ఇకపై ప్రతీ నెలా వారి ఇంటి వద్దే వైద్యం అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), సర్పంచ్ కోన రామలింగేశ్వరరావు, పెచ్చెట్టి జేమ్స్ పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. ఆర్యపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ముందుగా ఆరోగ్య పరీక్షలు చేయించడం వల్ల ప్రజలు పెద్ద రోగాలబారిన పడకుండా ముందుగానే వారి ఆరోగ్యాన్ని రక్షించవచ్చునన్నారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోపి కోరారు. శిబిరంలో డాక్టర్ కొవ్వూరి ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ సలీమ్ సతీష్, డాక్టర్ వేణుబాబు, డాక్టర్ శ్యామ్ వివేక్, డాక్టర్ సంతోష్‌కుమార్ 1026 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, సర్పంచ్ మేడిది విజయ జ్ఞానమణి, ఎంపీటీసీ మానుకొండ చిట్టెమ్మ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మానుకొండ సోమరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు దొంగ విజయ్‌కుమార్, ఉచ్చుల స్టాలిన్, బోనం బులివెంకన్న, ఇలపకుర్తి నరసింహారావు, పాలపర్తి ఇమ్మానుయేలు, కల్యాణం గంగాధరరావు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం సీఎం జగన్ లక్ష్యం

పాలకొల్లు అర్బన్: అందరికీ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్ ప్రతీ గ్రామంలోనూ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదని విమర్శిస్తున్న ప్రతిపక్ష నేతలకు ప్రతీ గ్రామంలోనూ రూ.2 కోట్లకుపైగా నిధులతో జరిగిన రోడ్లు, స్కూల్ భవనాలు, డ్రెయిన్‌లు, జేజీఎస్ నిధులతో పైపులైన్ విస్తరణ, సచివాలయ భవనాలు కనిపించడం లేదా గుడాల గోపి ప్రశ్నించారు. వాస్తవాలను పరిశీలించి మాట్లాడాలని హితవు చెప్పారు. ఆ సర్పంచ్ చొప్పల రజనీ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్ బాబు, వైస్ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కూనపరాజు సత్యనారాయణరాజు (చంటిరాజు), పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు పాల్గొన్నారు.

భగ్గేశ్వరంలో

పట్టణంలో విలీనమైన భగ్గేశ్వరంలో డా. లీనా సుప్రియ, డా. గంగాభవాని, డా.చంద్రశేఖర్, డా. సుధీర్ 1007 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. 120 మందికి కంటి పరీక్షలు చేశారు. 86 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. అలాగే 12 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయడానికి చర్యలు తీసుకున్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొని ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. అలాగే కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ల జోళ్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు జోగి వెంకటేశ్వరరావు, జోగాడ ఉమామహేశ్వరరావు, కొండేటి రవి పాల్గొన్నారు.

జిన్నూరులో..

పోడూరు: 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా అని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి అన్నారు. జిన్నూరు గ్రామంలో మంగళవారం సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గోపి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని పరిశీలించారు. శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందులు, పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సొసైటీ ఛైర్మన్ డీటీడీసీ బాబు, సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కడలి పద్మావతి, మండల ప్రత్యేకాధికారి ఆదిశేషు, ఎంపీడీఓ డి.సుహాసిని, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, నాయకులు కలిదిండి గణపతిరాజు, భూపతిరాజు సూర్పరాజు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి



పెనుమంట్ర: రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి? అనే కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి



పెనుగొండ: వై ఏపీ నీడ్స్ జగన్? సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్‌పర్సన్ లావణ్య

పెనుమంట్ర : నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టి, అమలు చేసిన ఘనతను దక్కించుకున్నారని మరోసారి ఆయన సీఎం కావడం రాష్ట్ర ప్రజలకు ఎంతైనా అవసరం ఉందని జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. మంగళవారం సాయంత్రం పెనుమంట్రలోని శ్రీసాయినాథ కల్యాణ మండపంలోని మండల సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి అధ్యక్షతన రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి? అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ సుభాషిణి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో పేద ప్రజలు ఆరికంగాను, ఆత్మస్థైర్యంతోను జీవించగలుగుతున్నారంటే అందుకు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కారణమన్నారు. జగనన్న నాయకత్వంలో తిరిగి ఆచంట నియోజకవర్గంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజును బలపర్చి తిరిగి గెలిపించుకునే సమయం దగ్గరపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గూడూరి దేవేంద్రుడు, కర్రి అనురాధ, తమనంపూడి వీర్రెడ్డి, ఈది అనితా ప్రవీణ్, దొంగ దుర్గా ప్రసాద్, నల్లమిల్లి గోపి, పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, రాష్ట్ర మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల సేవాదళ్ అధ్యక్షులు గుడిమెట్ల సాయిమురళీరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గండి రామారావు, గుడిమెట్ల కృష్ణ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం మరోసారి సీఎం జగన్

పెనుగొండ: రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య అన్నారు. మంగళవారం ఆచంట రామేశ్వర స్వామి సత్రంలో వై ఏపీ నీడ్స్ జగన్? అంశంపై నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దేశంలో సంక్షేమానికి దిక్సూచీగా సీఎం జగన్ నిలిచారన్నారు. రాబోయే రోజుల్లోనూ మరింత సంక్షేమానికి సీఎం జగన్‌కు అండగా నిలవడానికి ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. సమావేశంలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్ చేసిన మంచిని వివరించి, మరింత సంక్షేమానికి సీఎం జగన్ ఉండాల్సిన ఆవశ్యకత ను వివరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జక్కంశెట్టి చంటి, కోట సరోజినీ వెంకటేశ్వరరావు, దిరిశాల విజయలక్ష్మీ, యల్లమెల్లి బేబీ రాజేష్, ముత్యాల నాగేశ్వరరావు, కడలి వెంకటరెడ్డి, కంచుస్తంభం శ్రీను, నలాది రంగారావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ప్యాకింగ్ కార్మికుడి మృతి

ఆకివీడు: స్థానిక అమృతరావు కాలనీకి చెందిన చేపల ప్యాకింగ్ కార్మికుడు ఉప్పాటి కుమార్(36) రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై నాగబాబు చెప్పారు. ఈనెల 16వ తేది సాయంత్రం స్థానిక వెంకయ్య వయ్యేరు వంతెన సమీపంలో నడుచుకుంటూ వస్తున్న కుమార్‌ను వెనుక నుంచి ఆటో ఢీకొట్టినట్లు తెలిపారు. గాయపడిన అతనికి స్థానిక ఆసుపత్రిలో చిక్సిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పొట్టకూటి కోసం కువైట్ వెళ్ళిన భార్య మంగళవారం ఇంటికి చేరుకున్నారు. మృతుని కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వాసవీ పెనుగొండగా మార్పునకు కృషి



పెనుగొండ వాసవీ శాంతి థాంలో విలేకరుల సమావేశంలో ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ గోవిందరాజులు

పెనుగొండ: చారిత్రాత్మకమైన పుణ్యక్షేత్రమైన పెనుగొండలో దైవాంశ సంభుతురాలు వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవారి జన్మించడంతో, పెనుగొండ ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయడానికి వాసవీ పెనుగొండగా పేరుమార్పుకు కృషి చేస్తున్నట్లు అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ గోవిందరాజులు తెలిపారు. మంగళవారం పెనుగొండ వాసవీ శాంతి థాంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 1992లో ప్రారంభించిన వాసవీ శాంతి థాం దినదినాభివృద్ధి చెందిందన్నారు. వాసవీ కన్యకపరమేశ్వరి సర్వ మానవ దేవతగా ప్రతీ ఒక్కరి చేతపూజలందుకుంటున్నారన్నారు. వాసవీ పెనుగొండగా పేరుమార్పుకు గత 10 సంవత్సరాలుగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇటీవల దేవదాయ శాఖ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీను, ప్రస్తుత దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజులు పేరు మార్పునకు భరోసా ఇచ్చారన్నారు. దీనికి గ్రామస్తుల సహకారం తోడైతే త్వరలోనే పేరు మార్పు అవుతుందన్నారు.

వాసవీ మాతకు బంగారు కిరీటం

వాసవీ శాంతి థాంలో 102 అడుగుల రుషీగోత్ర మందిరంలోని వాసవీ మాతకు బంగారు కిరీటం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే బంగారు కిరీటం తయారు చేయడానికి దాతల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే బంగారు కిరీటం అమ్మవారికి అలంకరిస్తామన్నారు. వాసవీ శాంతి థాం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భావన పెంపొందించడంతో పాటు, రాష్ట్రంలో పౌష్టికాహార లోప నివారణకు కృషి చేయడానికి ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ప్రస్తుతం 37 శాతం చిన్నారుల్లో పౌష్టికాహార లోపం ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయని, దీని నివారణకు ప్రభుత్వ కృషి తో పాటు, వాసవీ శాంతి థాం ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు తాగునీరు అందించడానికి వాటర్ ప్లాంట్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి కృష్ణానంద పురి స్వామిజీ, వాసవీ శాంతి థాం సభ్యులు కోట్ల వెంకటేశ్వరరావు, కోట్ల సాయి వెంకట రాజ్, కోట్ల కృష్ణారావు, నున్న శ్రీనివాస్, కోట్ల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఊరూవాడా దసరా సందడి



వీవర్స్‌కాలనీలో అమ్మవారికి పూజలు చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండ్ల మార్కెట్ వద్ద 39వ దేవీ శరన్నవరాత్రి వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అమ్మవారిని దర్శించుకన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండెల సత్యనారాయణ, గునిశెట్టి సత్యనారాయణ, ఏర్పాట్లు పర్యవేక్షించారు. రాయిపేట పుంతలో మునలమ్మ అలయం వద్ద, గోల్డ్ మార్కెట్ వద్ద స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వీవర్స్ కాలనీలో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవిశరన్నవరాత్రులు సందర్భంగా మూడో రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరణ చేశారు. మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. స్థానిక వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అమ్మవారిని వారాహిదేవిగా అలంకరించారు.

పెనుగొండలో..

పెనుగొండ: దేవీ శరన్నవ రాత్రి మహోత్సవాలు సందర్భంగా మంగళవారం అమ్మవార్లు లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెనుగొండలో ప్రసిద్ధి గాంచిన శ్రీనగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో మూల విరాట్ వాసవీ మాత, మహిషాసుర మర్దనీ అమ్మవార్లు లలితా దేవి గా పూజలందుకొన్నారు. అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతి థాంలో మరకత శిల వాసవీ మాతను లలితా దేవిగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు.

నేడు శివదేవునిచిక్కాలలో జగనన్న ఆరోగ్య సురక్ష

పాలకొల్లు అర్బన్: మండలంలోని శివదేవునిచిక్కాలలో బుధవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు.